


# ఉన్ని కథ

ముకుందన్
బొమ్మలు వేసినవారు అతను రాయ్


కథ ప్రచురించిన 300m థింక్ బుక్ నుంచి




కథ చెప్పమని ఉన్నిని, నాన్నమ్మ అడిగింది.

ఉన్ని వెంటనే పుస్తకాలు పక్కన పెట్టేశాడు. వాళ్ళ నాన్నమ్మ దగ్గరకు వచ్చి గట్టిగా హత్తుకున్నాడు. నెమ్మదిగా, 'నాన్నమ్మా' అన్నాడు. -'విను. ఇది ఒక ఒక చిన్న గాజు చెట్టు కథ. చూడు!'

నానమ్మకు ఎదురుగా ఉన్న ఒక ఖాళీ గోడ ముందు ఉన్ని కూర్చున్నాడు. నాన్నమ్మకు ఒక విచిత్రం కనిపించింది! ఒక రాజు లాంటి వ్యక్తిని పల్లకీలో మోసుకుని వెళ్తున్నారు.






ఉన్ని తన కథ మొదలుపెట్టాడు. పూర్వకాలంలో ఒక రాజు ఉండేవాడు. అతడి పేరు కురుమన్ పనిక్కన్. ఒక రోజు అతడు ఓ పెద్ద చంపక వృక్షం కింద ఉన్న రాతి విగ్రహానికి పూజలు చేయడానికి వెళ్ళాడు. అతడు ప్రార్థన చేస్తున్నప్పుడు ఒక కొత్త వ్యక్తి వచ్చి పక్కన నిలబడ్డాడు.

'నా పేరు మెల్కోర్రన్' అన్నాడు ఆ కొత్త వ్యక్తి. 'నేను పశ్చిమ దేశం నుంచి వచ్చాను.'

'మీకు ఏం కావాలి?' అని కుమరన్ అడిగాడు. 'తియ్యటి వాసన వస్తున్న తెల్లటి పూలతో ఉన్న ఆ చంపక వృక్షం వైపు తేరిపారా చూసి, మీ చెట్టు పాతదైపోయింది. అది ఏదో ఒక రోజు చనిపోతుంది. ఎప్పటికీ వాడిపోని అందమైన చెట్టును తయారు చేసి ఇస్తాను, దానికి ఆకులు కూడా రాలిపోవు.' అని చెప్పాడు మెల్కోర్రన్.



ఎప్పటికీ వాడిపోని చెట్టు అనగానే ఆసక్తితో ‘నిజంగానా?’ అని అడిగాడు కుమరన్ పనిక్కన్. ‘సరే’ అని చెయ్యి ఊపుతూ, ‘నాకు అటువంటి చెట్టు ఒకటి చేయండి.’ అని అడిగాడు.


మెల్కొర్రన్ తన గొడ్డలి తీసుకొచ్చాడు. చాలా ఏళ్ళ నుంచి అక్కడ నిలబడి ఉన్న ఆ పాత చెట్టు నేలకూలడం మొదలైంది.
గుడ్లు, చిన్న పక్షిపిల్లలతో ఉన్న గూళ్ళు నేల మీదకి దొర్లుతూ పడిపోయాయి. అమ్మ, నాన్న పక్షులు భయంతో ఆ పైనే గాలిలో ఎగురుతున్నాయి.




మెల్కొర్రన్ ఆ చెట్టు మీద తన పని మొదలుపెట్టాడు. అతడు రంగురంగుల గాజు ముక్కలు చాలా తీసుకువచ్చాడు.
మృదువుగా, చాలా జాగ్రత్తగా వేర్లు, కాండానికి వాటిని అతికించాడు. ఆ తర్వాత కొమ్మలకు అతికించాడు. ఆకులకు, పువ్వులకు పచ్చని, తెల్లని గాజు ముక్కలు ఉపయోగించాడు. ప్రతి కాడను, కొమ్మను కూడా చాలా ప్రేమతో తీర్చిదిద్దాడు.



ఒకటిన్నర సంవత్సరం గడిచిపోయింది. సూర్యకాంతిలో ఆ చెట్టు తెగ మెరిసిపోతు, వెలిగిపోతోంది. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయంలో రంగులన్నీ ఆ గ్లాసు ఆకుల నుంచి ప్రసరిస్తూ చాలా అద్భుతంగా కనిపిస్తున్నాయి. దూరప్రాంతాల నుంచి కూడా ఆ గొప్ప చెట్టును చూడటానికి చాలా మంది ప్రజలు వస్తున్నారు. పనిక్కన్ కూడా చాలా సంతోషంగా ఉన్నాడు.







దాని కొమ్మల మీద మెరిసిపోయే గాజు గూళ్ళు ఉన్నప్పటికీ, ఏ పక్షి కూడా దాని మీద వాలడం లేదు. పిల్లలు ఎవ్వరూ ఆ కొమ్మలు ఎక్కడం లేదు...

గాజు చెట్టు అందంగానే ఉంది, కానీ దాని పువ్వులకు ఎటువంటి వాసన లేదు.

'ఈ గాజు చెట్టు ఎప్పటికీ నిజం చెట్టు కాలేదా?' కథ చివరల్లో ఉన్ని ఆశ్చర్యంతో అడిగిన ప్రశ్న ఇది. గోడ మీద నుంచి బొమ్మలు మాయం కావడంతో, ఉన్ని నాన్నమ్మ వైపు తిరిగాడు. కానీ ఆమె అప్పటికే నిద్రపోతోంది.

ఎం ముకుందన్ కేరళలోని మహే లో జన్మించారు. ఆయన తన మొదటి కథను 1961లో రాశారు. ఆయన పేరుతో 26 పుస్తకాలు ప్రచురితం అయ్యాయి. సాహిత్యంలో ఆయన చేసిన కృషికి గాను 1998లో ఫ్రెంచ్ ప్రభుత్వం చావ్లియర్ అవార్డుతో సత్కరించింది. ఆయన కథ 'ఉన్ని కథ'కి అవార్డు దక్కింది.

దాదాపు 100కిపైగా బాలల పుస్తకాలకు పనిచేసిన అతను రాయ్, తన సృజనాత్మక పనితనాన్ని బాలల సాహిత్యానికే అంకితం చేశారు. ఆయన ఒకప్పుడు ఇండియా టుడే కి పొలిటికల్ కార్టూనిస్టు గా పనిచేశారు. పిల్లల పుస్తకాలకు బొమ్మలు వేసినందుకు చిల్డ్రన్ చాయిస్ అవార్డు అందుకున్నారు. ఐబిబివై సర్టిఫికెట్ ఆఫ్ ఆనర్ ఫర్ ఇల్లస్ట్రేషన్ కూడా దక్కింది.

KATHA

కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ (www.katha.org). ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరాయంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం, వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం.

"భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం.'' – **నయోయూకీ షినోహరా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్**

''ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ."
**-చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్**

''పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందుకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది."
**– టైమ్ ఔట్**

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది"
**– పేపర్ టైగర్స్**




ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించబడింది.
కాపీరైట్ కథ © 2021
అనువాదం కాపీరైట్ © కథ
ఫోటోల కాపీరైట్ © వికీ మీడియా కామన్స్
"ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్,
న్యూ ఢిల్లీ 110017"
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

**మా లక్ష్యం:** ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదాగా సాగాలి!

లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరాయంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్ళు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది.
పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాలను అందిస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్ళు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగంచకూడదు.
ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.





'ఐ లవ్ రీడింగ్' లైబ్రెరీ ఒక అరుదైన పుస్తకాల సమూహం. కొత్తవాళ్ళు కూడా సరళంగా చదువుకునేలా ఉంటాయి. పిల్లలు అర్థం చేసుకునే స్థాయికి తగినట్టుగా నాణ్యమైన కథలు, పద్యాలు, ఆకర్షణీయమైన డిజైన్లతో వీటిని రూపొందిస్తున్నారు . ఇది భారతదేశపు మరియు ప్రపంచవ్యాప్తంగాను ఉన్న అత్యుత్తమ సాహిత్యం, చిత్రకళానైపుణ్యాల సంగమం. గీత ధర్మరాజన్ రూపొందించిన కథల ద్వారా బోధించే పద్ధతి ఈ పుస్తకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది అరుదైన బోధనా పద్ధతి, ఇందులో అప్పుడే చదవడం ప్రారంభించిన చిన్నారులు దానిని అస్వాదించటం పాటు, వాళ్ళను పెద్ద ఆలోచనలతో కూడిన ఆసక్తికరమైన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. TA-DAA!
('థింక్, ఆస్క్, డిస్కస్, యాక్ట్, ఎచీవ్' - ఆలోచించు, అడుగు, చర్చించు, ఆచరించు, సాధించు)
కథాస్ హోలిస్టిక్ ఎర్లీ లెర్నింగ్ (KHEL!) ల్యాబ్ లో ప్రభుత్వ, లాభాపేక్ష లేని మరియు ప్రైవేట్ స్కూల్ టీచర్ల కోసం వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నారు. ఇవి ఎఫ్ టూ ఎఫ్(ఫేస్ టూ ఫేస్) వర్క్ షాప్ లు. ఆన్ లైన్ లో నిర్వహింపబడే ఈ సెషన్లు పూర్తి చేసిన టీచర్లు, స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు, వాలంటీర్లకు "రీడింగ్ టీచర్స్ సర్టిఫికెట్" ఇస్తారు.
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 300m@katha.org

## ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు

గ్రీన్ సిరీస్ లో

సరదాగా, ఉత్సాహంగా చదవండి































**FOR OUR BOOKS**

**www.books.katha.org**

[కథ]... భారతదేశ ప్రచురణ రంగ చరిత్రలో ప్రత్యేకమైన అరుదైన మలుపు."

**-ది ఐకానిక్ ది ఎకనమిక్ టైమ్స్**


బాలల కోసం
కథ పుస్తకం
ISBN 978-93-88284-81-3
www.katha.org
₹ xxx